ChimataMusic.com

# అమ్మ అన్నది ఒక కమ్మని మాట...

**చిత్రం: బుల్లెమ్మ బుల్లోడు (1972)**

**పాడినవారు: S P బాలు, B. లత**

**గీత రచయిత: దాశరధి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

అమ్మ అన్నది ఒక కమ్మని మాట..
అది ఎన్నెన్నో తెలియనీ మమతల మూట!!

అమ్మ అన్నది ఒక కమ్మని మాట..
అది ఎన్నెన్నో తెలియనీ మమతల మూటా.. మమతల మూట!!

**చరణం 1:**

దేవుడే లేడనే మనిషున్నాడు..అమ్మే లేదను వాడు అసలే లేడూ..
దేవుడే లేడనే మనిషున్నాడూ.. అమ్మే లేదను వాడు అసలే లేడు!!

తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకూ..
తల్లి ప్రేమ నోచుకున్న కొడుకే కొడుకు..
ఆ తల్లి సేవ చేసుకునే బ్రతుకే బ్రతుకూ!!

అమ్మ అన్నది ఒక కమ్మని మాట..

అది ఎన్నెన్నో తెలియనీ మమతల మూటా.. మమతల మూట!!

**చరణం 2:**

అమ్మంటే అంతులేని సొమ్మురా.. అది ఏనాటికి తరగని భాగ్యమ్మురా..

అమ్మ మనసు అమృతమే చూడురా.. అమ్మ ఒడిలోన స్వర్గమే ఉందిరా.. ఉందిరా!!

అమ్మ అన్నది ఒక కమ్మని మాట..

అది ఎన్నెన్నో తెలియనీ మమతల మూటా.. మమతల మూట!!

**చరణం 3:**

అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే.. అందరికి ఇలవేలుపు అమ్మ ఒక్కటే

అంగడిలో దొరకనిది అమ్మ ఒక్కటే.. అందరికి ఇలవేలుపు అమ్మ ఒక్కటే

అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది??

అమ్మ ఉన్న ఇంటిలో లేనిది ఏది??

అమ్మ అనురాగం ఇక నుంచి నీదీ నాదీ!!

అమ్మ అన్నది ఒక కమ్మని మాట..

అది ఎన్నెన్నో తెలియనీ మమతల మూటా.. మమతల మూట!!